16 పేజీలు అణా: సం॥ చందా రు 4: R. No. M. 3125.

# జమీన్ రైతు


ఈ వారంలో—

1. నెల్లూరు ముచ్చట్లు.
2. పాలస్తీనా సమస్య.
3. అమెరికా వింత వైఖరి.
4. కథ: మారి.
5. అరెస్టులు - విడుదలలు.
6. శాశ్వతమైన కీర్తి.


—సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 2—8—40. | సంచిక 34


## అంతర్జాతీయ రంగం:

పాలస్తీనాపై ఇటలీదృష్టి — ఇటలీలో మాంసంతక్కువ — ఆంగ్ల-జపాను వైమనస్యం — బాల్కను రంగంలో హిట్లరు ప్రయత్నాలు — బ్రిటను రుమేనియాల వైరుధ్యం — స్విట్జర్లాండుకు జర్మనీ సందేశం — స్పెయిను ఓడల అపుదల — మెక్సికోలో పారిశ్రామిక సంఘటన — ఆంగ్ల-జర్మనీయుద్ధం — ఫ్రెంచిమాజీమంత్రులపై నేరారోపణ —

ఈవారంలో ముఖ్యమైన వార్తలు మూడు. ఒకటి ఇటలీ పాలస్తీనాను వశపరచుకోవలెననే పన్నుగడ. రెండు జపానులో నిరపరాధులైన ఆంగ్లేయుల హింస. మూడు రుమేనియాకు ఇంగ్లండుకు వచ్చిన తగాదా.

### పాలస్తీనాపై ఇటలీదృష్టి:

వేరొకచోట పాలస్తీనా యొక్క ప్రాముఖ్యత విపులంగా వివరించబడి యున్నది. ఇటలీ దృష్టి ఈ పాలస్తీనా పైబడినది.

### ఇటలీలో మాంసం తక్కువ:

ఇదివరలో బుధ, బేస్తవారాల్లో మాంసం ఉపయోగించకూడదని ఇటలీ ప్రభుత్వం హెచ్చరిక చేసింది. ఇప్పుడు మంగళవారం కూడా ఉపయోగించకూడదని ఉత్తర్వు అయింది. హోటల్లలో 5½ ఔన్సులకంటె ఎక్కువగా ఒకవ్యక్తికి కోస్టె యివ్వగూడదని ఉత్తర్వు చేయడమైనది.

### ఆంగ్ల - జపానువైమనస్యం:

నానాటికి ఇంగ్లీషువారి యెడల జపానువారి వైఖరి క్షతిమించి రాగాన పడుతున్నది.

నిరపరాధులైన ఆంగ్లవర్తక ప్రముఖులను, పత్రికా రచయితలను, విలేఖరులను అరెస్టుచేసి, వాళ్లను జపాను పోలీసువారు నిర్బంధంలో వుంచినారు. వాళ్లలో ఒకడు రాయిటరు వార్తాసంస్థకు జపాను ముఖ్యనగరమైన టోక్యో ప్రతినిధి. అతన్ని పోలీసు కార్యాలయానికి తీసుకపోయినప్పుడు, అక్కడ పెద్దమెట్లమీదనుంచి క్రిందపడి చనిపోయినాడు.

దానివల్ల ఇంగ్లండులో ఆందోళన గలిగింది. అరెస్టుగాబడినవారు ఏం నేరం చేసినారని బ్రిటిషుప్రభుత్వ రాయబారి జపాను ప్రభుత్వాన్ని ప్రశ్నించినాడు. వారంతా పరాయిప్రభుత్వాల తరపున గూఢచారులుగా పనిచేస్తున్నందువల్ల అరెస్టు చేయబడినారని జపానుప్రభుత్వం జవాబు చెప్పింది. విచారించగా, వాళ్లకు రాజకీయంగా ఎటువంటి సంబంధాలు ఎవరితోను లేవని స్పష్టంగా తెలిసినందున, వారినందరిని వెంటనే విడుదల చేయవలసిందని ఆంగ్లప్రభుత్వం జపానుప్రభుత్వాన్ని అడిగింది. జపానుప్రభుత్వ చర్యను గర్హిస్తూ బ్రిటిషువిదేశాంగ కార్యాలయం నుండి జపానుప్రభుత్వానికి తంతి పంపబడినది.

### బాల్కనురంగంలో హిట్లరు ప్రయత్నాలు:

జర్మనీలో సాల్జబర్గ ఆశ్రేపదేశంలో హిట్లరు రుమేనియా, హంగరీ, బల్గేరియా దేశాల మంత్రులతో సంప్రతింపులుచేసి, వాళ్లను మళ్లీ తమ తమ దేశాలకు సాగనంపివేసినాడు. హంగరీకి రుమేనియాలోని ట్రాన్సిల్వేనియా ప్రాంతం రెండువాయిదాలుగా హిట్లరుచేత యిప్పించబడుతుందని మొదట్లో ఒకవార్త వచ్చింది. తర్వాత మళ్లీ వచ్చినవార్తల్లో దానికేమీ ఆధారం కన్పించడం లేదు. వాళ్లల్లో వాళ్లు ముగ్గురు ఇప్పుడు సర్దుకుని మాట్లాడక పోయినట్లయితే ఉత్తరోత్రజర్మనీ అన్ని విషయాలు ఆలోచించగలదని సమాధానం చెప్పి ఆయాదేశపు మంత్రులకు సమాధానం చెప్పి హిట్లరు పంపిచేసినట్లున్నది.

### బ్రిటను రుమేనియాల వైరుధ్యం.

రుమేనియా బ్రిటిషు గ్యారంటీ వద్దనిత్రోసి పుచ్చి, జర్మనీయొక్క రక్షణ కోరినందువల్ల ఇంగ్లండుకు కోపంవచ్చింది.

రుమేనియా ఓడలను బ్రిటిషుప్రభుత్వం పోర్టుసేడువద్ద నిల్బుదల చేసింది. ఒకఓడలో ముడిసరకులు, పత్తి, రబ్బరు, పప్పుధాన్యాలు ఉన్నవి. మిగతారెండు టాంకర్లు ఖాళీగావున్నవి. దానికి ప్రత్యుత్తరంగా డాన్యూబు నదిలోనున్న ఇంగ్లీషు ఓడలను రుమేనియా ప్రభుత్వం నిల్బుదల చేసింది.

ఆంగ్లప్రభుత్వం అందుమీదట రుమేనియాతోగల కలహ కారణాలను వివరిస్తూ రుమేనియాప్రభుత్వానికి వక లేఖను పంపినారు. జర్మనీ మాట విని, ఆస్ట్రోరుమేనా నూనెకంపెనీలోనున్న ఆంగ్లేయు భవనం లాగివేయబడింది. బ్రిటిషు ఎంజినీర్లు నూనెకంపెనీలలోనుండి తరిమివేయబడ్డారు. డాన్యూబు నదిలోనున్న ఆంగ్లఓడలు నిల్బుదల చేయబడ్డవి. ఈచర్యలు గర్హనీయములని ఆ లేఖలో వ్రాసియున్నది.

### స్విట్జర్లాండుకు జర్మనీసందేశం.

నూనె, ఆహారపదార్థాలు, ధాన్యాలు జర్మనీకి సప్లయిచేయవలసిందని జర్మని స్విట్జర్లండును కోరినట్లు తెలుస్తున్నది. స్విట్జర్లాండుప్రభుత్వపు బంగారపు నిల్వమీదకూడ హిట్లరుదృష్టి పడిందని అనుకుంటున్నారు.

### స్పెయిను ఓడల అపుదల.

అమెరికానుండి చమురు స్పెయినుద్వారా ఇటలీ, జర్మనీలకు పోతున్నట్లు తెలిసినందున చమురును తీసుకపోయే స్పెయినుఓడలు అట్లాంటికు సముద్రంలో నిల్బుదల చేయబడినవి. నియంతల దేశాలకు ఏవిధంగాను అమెరికానుండి సరఫరా వెళ్ళకూడదని అమెరికా ప్రభుత్వం గట్టి పట్టుదల గల్గియున్నది.

### అమెరికా వ్యవహారాలు.

అమెరికా ఖండంలోని అన్ని దేశాలవారి హవానా సమావేశం ముగింపుకువచ్చింది. అర్జంటీనా దేశంలోకి ఫాకులాండ్సు ద్వీపాలు. చైల్ దేశంలోకి మరికొన్ని ద్వీపాలు, ఇంకా ఏదైనా అమెరికా ఖండంలోని రాజ్యాలు కోరే దగ్గిర ద్వీపాలు తప్ప తతిమ్మా వలస దీవాలన్నీ ఇప్పుడు వాటిపై యజమానులుగావున్న దేశాలవారి కంట్రోలు వాటిపైన తప్పిపోతే అవిఅమెరికా ఖండపు అన్ని దేశాలవారి కమిటీయొక్క యాజమాన్యాన ఒకవిధమైన మాండేట్ పరిపాలన సాగుతూవుండవలెనని నిశ్చయమైంది. అంటే అమెరికా ఖండంలోని వలసద్వీపాలు ఏవిధాన జర్మనీకి చెందకూడదని అభిప్రాయం.

ఇంగ్లండుకు నెలకు మూడువేల విమానాలను సప్లయిచేయడానికి అమెరికాలో ఏర్పాట్లుజరుగుతున్నట్లు, అమెరికా అధికార్లవల్ల తెలుస్తున్నది.

### మెక్సికోలో పారిశ్రామిక సంఘటన:

మెక్సికోదేశములో కార్డనాసు అధ్యక్షుడైన తర్వాత విదేశీయు పెట్టుబడిదార్లను స్వదేశి చెప్పి పంపినాడు. కార్మికుల జీతాలు హెచ్చినవి. కాని పారిశ్రామికయొక్క ఉత్పత్తి హెచ్చి, మంచి ధరలు గిట్టుబాటు కావడంలేదు. అందువల్ల కార్మిక నాయకులను పిలిచి దానికి తగుమైన ఏర్పాట్లు చేయవలెనని కార్డినాసువారికి చెప్పినాడు. అధ్యక్షుని సహాయంతో కార్మిక నాయకుల పారిశ్రామిక సంఘటనమును జయప్రదంగా నెరవేర్చగలరని ఆశిస్తున్నారు.

### శ్రీ ఖండవల్లి కృష్ణరావుగారి విడుదల.



ఇండియా రక్షణచట్టంక్రింద అరెస్టు చేయబడి వీరు ఒకనెల వదిహేనురోజులు కారాగారవాస శిక్ష ననుభవించి జూలై నె 31 తేదీ నెల్లూరు సెంట్రల్ జైలునుండి విడుదల గావించబడి, నెల్లూరుకు వచ్చినారు. త్వరలోనే నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ బ్యాంకికు యూనియను కార్యదర్శిగా బాధ్యతవహించ నుంటారని తెలుస్తున్నది.

★★★★★★★★★★★★★★★★★★★★★★

### ఆంగ్ల - జర్మనీయుద్ధం:

బ్రిటిషు విమానాలు జర్మని ఆయుధాగారాలమీద దాడి సల్పుచున్నాయి. జర్మను విమానాలు లండను చుట్టుపట్ల ప్రదేశాల్లో దాడిని సల్పుతున్నవి. డోవరు హార్బరుమీద కూడ బాంబులు పడినవి. బ్రిటిషు వైమానికులు జయప్రదంగా జర్మనుదాడిని ఎదుర్కొన్నట్లు తెలుస్తున్నది.

### ఫ్రెంచి మాజీమంత్రులపై నేరారోపణ:

జర్మనీకి దాసానుదాసులై పోయిన పెటేను ప్రభుత్వంవారు ఎంత నీచమైన పనికైనాగాని వెనుదీయడం లేదు. జర్మని పతనానికి కారకులనే నేరారోపణపై, మాజీమంత్రులైన డెలాడీయరు, రేనాడు, బ్లం, మేండల్, కాట్, లెకాంటె గార్లు ఫ్రెంచిసుప్రీము కోర్టుయెదుట విచారించబడుదురట.




## జీవానందం విడుదల.

అఖిలభారత కాంగ్రెసుకమిటీ సభ్యుడుగా నుండినట్టిన్ని, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రముఖ నాయకుడునగు జీవానందంగారు జైలునుండి పోలీసు కావలాలో చెన్నపట్నం తీసుకొని పోబడినారు.

## ప్రపంచశాంతికి యజ్ఞం.

మాలవ్యాజీ సూచన ననుసరించి లోకంలో శాంతి, న్యాయం, పునరుద్ధరించ బడేటందులకు భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రాప్తిగల్గ గలందులకు ఆగస్టు 3 వ తేదీనుండి పదిరోజులు కాశీలో చిత్తరంజనపార్కులో యజ్ఞం జరుగుతుంది.

## యుద్ధానికి విరాళం.

కన్నిలో నివసించిన మైకేల్ మిక్ భారతదేశ పర్యటనం ప్రారంభించి కరాచీకి తిరిగి వచ్చాడు. అచ్చటచ్చటను వస్తు ప్రదర్శనములు చేసి యుద్ధనిధికి 25,000 రూపాయలు పోగు చేసినాడు.

## దేశద్రోహులు

లట్వియాలో ఏర్పడ్డనూతన సోషలిస్టు ప్రభుత్వాన్ని సర్వత్రా అంగీకరించమని, అమెరికా, ఇంగ్లాండు దేశాలలోని లట్వియా రాయబారుల్ని లట్వియా ప్రభుత్వం దేశద్రోహులుగా పరిగణించి, వారికి లట్వియా జాతీయతను రద్దుచేస్తూ ప్రకటన చేస్తున్నది.

# రైల్వేకార్మికుల సమావేశం

—*—

## వి. యస్. మూర్తిగారి ఉద్బోధన

జూలై 23-వ తేది ఉదయం మధురలో కల్లూరియా ఎస్పెర్టన్ హాలునందు వి. యస్. మూర్తి (పార్లమెంటరీ సెక్రెటరీ) గారి అధ్యక్షతన దక్షిణ ఇండియా రైల్వే పనివారల 4-వ సమావేశము జరిగినది. సభకు హాజరయినవారిలో కార్మిక నాయకుడైన వి. వి. గిరి కూడ కలరు.

ఊరేగింపు జరిగిన తరువాతను సభాకార్యక్రమము ప్రారంభమాయెను. సేలంనుండి వచ్చిన ఎ. సుబ్రహ్మణ్యంగారు కార్మిక జండాను ఎగుర వేసిరి.

ఆహ్వాన సంఘపు అగ్రాసనాధిపతిగారైన ఎ. ఆదికేశవులు శెట్టియార్ గారు తయాపూరి నుండి వచ్చిన ప్రతినిధుల నందరినీ ఆహ్వానించుచూ, దక్షిణఇండియా రైల్వేపనివారల కార్యక్రమమును అందరికీ తెలియపరచిరి.

సభకు సి. రాజగోపాలాచారి, కె. వెంకటస్వామినాయుడు, (యం. యల్. సి.) జమ్నాదాస్ మేటా, అఖిలభారత రైల్వే పనివారల సంఘాధ్యక్షుడు, దక్షిణఇండియా రైల్వే ఏజంటుగారలు తమ తమ సందేశములను పంపిరి.

సి. రాజగోపాలాచారిగారు వ్రాసిన జాబు ఈక్రిందివిధముగా నున్నది. "పనివారలకు నా యొక్క సలహా ఏమనగా:-

హిందూదేశపు రైళ్లలో ప్రతి అంగుళము, రైళ్లు చేయుటకు ఉపయోగింపబడే సామగ్రిలో ప్రతి పైసనున్నూ హిందూదేశపు ప్రజలది కాని మరొకరిది కాదని కార్మికు లందరూ మనసుకు తెచ్చుకొనవలయును."

అఖిలభారత రైల్వే పనివారల సంఘానికి ప్రధాన కార్యదర్శిఅయిన యస్. గురుస్వామి మొదలియార్ గారు సభను ప్రారంభించుచు మొదటి తరగతి రైల్వేలయొక్క ఆర్థిక వ్యవహారాలను నడుపునుండినది రైల్వేబోర్డుగావున రైల్వేకార్మిక సమస్యలన్నియూ, అఖిలభారత మూలాధారమున నే పరిష్కరింపబడవలయునని చెప్పిరి. కొన్ని రైల్వేలలో తక్కువజీతము లివ్వబడుటకు చింతించుచూ, రైల్వేపనివారలు తమ అధికారులపయి ప్రావిడెంటు ఫండు, ఇతర అలవెన్సులను ఏర్పాటు చేయవలసినదిగా కోరవలయుననియూ చెప్పిరి. రైల్వేకార్మిక ఫెడరేషను విధానమును గురించి మాట్లాడుచూ, సంధిసమాధానముల వలననూ తీర్పులవలననూ క్రమమైన ప్రచారమువల్లను పనివారల కష్టముల నివారింపచూచుటయే దాని కర్తవ్యమని ముదలియారుగారు చెప్పినారు.

### అధ్యక్ష వాక్యములు.

అధ్యక్షులు అయిన వి. యస్. మూర్తిగారు మాట్లాడుచూ ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులను గురించి చెప్పుటలో బ్రిటీషు ప్రభుత్వమువారు హిందూదేశమునకు స్వాతంత్ర్య మివ్వనందుకు కొన్ని విమర్శలను చేసిరి. భారత సెక్రెటరీ అయిన అమెరీగారు ఇటీవల పార్లమెంటులో చెప్పిన సమాధానమునకు జవాబిచ్చుచూ "హిందూదేశములోని ప్రస్తుతపరిస్థితులు చాలతీవ్రముగా నున్నవి. వాటిని తక్షణం సరిచేయవలయును. యువకులు ఓపిక పట్టలేకున్నారు. ఈపరిస్థితిలో ఏమరుపాటున బ్రిటను వుండరాదు. తనదేశస్వాతంత్ర్యము కొరకు ఏ భారతీయుడు వుండడు. గవర్నరు జనరల్కును, గవర్నరులకు ఇవ్వబడు అహ్వానములు, జవాబులవలన సెక్షన్ 93 వ రూలుక్రింద భారతీయులు తమకు లొంగినారని అపోహపడకూడదని అమెరీగారికినీ, వారిబృందానికినీ, నా సలహా. ప్రజలలో అసంతృప్తి దినదినాభివృద్ధిగాంచుచున్నది. ఇది ఎంతకాలము అణచియుంచగలరో ఎవ్వరూ ఒకప్పుడు చెప్పజాలని పనులకు వస్తుంది. భారతదేశాన్ని ఒక కాలనీగా భావించక, వివిధాంగములతో సమానస్థాయి పొందిన ముద్రను వేయుటకు ఇచ్చుటే ప్రజాబలాన్ని అభివృద్ధి చేయుచున్నగాని సాధ్యం కాదు." స్వదేశ రక్షణ విషయాన్ని చెప్పుచూ భారతదేశములో రక్షణవ్యాపారములు చాల తక్కువగా యున్నవనియూ, హిందూదేశస్థులను మిలిటరీవారినీ, మిలిటరీ శక్తిలేనివారినీ, రెండు భాగములుగా విభజించడం బ్రిటీషువారుచేసే గొప్ప పొరపాటనియూ, నిర్బంధ సైనికవిధానం బ్రిటీషువారికే పెట్టి హిందువులకు పెట్టకుండావుండడం చాల గౌరవలోపమనియూ చెప్పిరి. జాతీయసైన్యాన్ని ఏర్పాటుచేయడం అవసరమని మూర్తిగారు చెప్పిరి.

కాంగ్రెసువారు కార్మిక వృత్తిని పెంపొందించుటకు చేయు ప్రయత్నములను తెల్పుచూ, భారతదేశంలో రైల్వేకార్మికునకు సరియైన స్థానము ఇవ్వలేదని చెప్పిరి. ఎగుమతి దిగుమతుల విషయమును ఒక ప్రయివేటు సంస్థచేతిలో వుంచకుండా, జాతీయంగాచేసి అందులోని పనివారలను ఒక జాతీయ సంఘముగా చేసి జాతీయరక్షణకు తోడ్పడునట్లు చేయవలయునని పనివారలందరూ, ప్రజాప్రభుత్వము, ప్రపంచశాంతి పొందుటకొరకు ప్రయత్నము చేయవలయునని చెప్పి మూర్తిగారు ఉపన్యాసము ముగించిరి.

---

# జీవితంమీద అసహ్యం

## లేడీడాక్టరు ఆత్మహత్య

కారైకుడి మునిసిపల్ ఆసుపత్రివద్ద జరిగిన పంచాయతీవారు డాక్టరు సులోచన హత్య విషయమై ఈక్రిందివిధంగా తీర్మానించారు.

"జీవితంమీద అసహ్యం కల్గి, కారైకుడి మునిసిపల్ డాక్టరు మిస్. కె. యం. సులోచన మార్ఫియా ద్రావకం ఇంజక్టు చేసికోవడముతో ఆత్మహత్య చేసికొన్నది"

డాక్టరు సులోచనకు షుమారు 30 ఏండ్లుంటాయి. పేరుపొందిన డాక్టరు. ఆదివారం 4 వ తేదీ ప్రొద్దున ఇల్లు వదలిపోయేటప్పుడు "నేను రాత్రికే ఇంటికివస్తాను. ఈలోపుల మళ్లీ రాను" అంటూ చెల్లెలు అంబికతో చెప్పి ఇల్లువదలి పోయింది. డాక్టరు పొన్నం బాలంగారు ఆమెను మొదట ఆస్పత్రిలో తనపని చూచుకొనుచుండడం చూచారు. సాయంత్రం 5 గంటలకు ఆమెగారి రూములో ఒక మూల్గువినవచ్చిందాయనకు. వెళ్లిచూచారు. ఆమెకు స్పృహతప్పి మూల్గుతూయుండింది. ప్రక్కన "మార్ఫియా" విషపు ఖాళీసీసా, సిరెంజి కనుపించినదట. వెంటనే మార్ఫియా విషానికి విరుగుడు ఇచ్చారు. కాని నిష్ఫలమైనది. మిస్. సులోచన రాత్రి 8 గంటలకు ప్రాణంవదలింది.

ప్రక్కనేనే బల్లమీద ఒక ఉత్తరం వ్రాసివుంది. విప్పిచూచేసరికి అది తన చెల్లెలు అంబికకు వ్రాసినట్లుగావుంది. దాంట్లో యిలావుంది.

"నాకు ఈ ప్రపంచంమీద విసుగు పుట్టింది. పెల రోజులనుంచి మిక్కిలిగా మనోబాధచే పీడించబడుచున్నాను. ఈబాధపడలేక ఈ ప్రపంచం వదలిపోతున్నాను."

---




ట్రేడ్ మార్కు



రిజిష్టరు 2480

కాకర్లకామాక్షయ్యగారి

పక్షవాత నివారణీ డిపో.


మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్రవాతం, చుమ్మ, తిమ్మెర్ల కుదిర్పు కోట్లకొలది జనులకు ఆపత్కాలంములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు,

తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,

కాకర్లవారివీధి, కాళమ్మగుడి ప్రక్కన, నెల్లూరు.




## ఆంధ్ర వేదములు

ఋగ్వేదము.

శ్రీ బంకుపల్లె మల్లయ్యశాస్త్రిగారు అనువాదకులు

అష్టకగ్రంథము ప్రతి 1-కి రు. 2-8-0.

దొరకుస్థలము— అఖిల భారత చర్కా సంఘంవద్ద,

ట్రంకురోడ్డు,

నెల్లూరు.

# శాశ్వతమైన బిడ్డ

—X—

## అమెరికా శాస్త్రజ్ఞుల ఉద్దేశ్యం

ప్రపంచం దినదినాభివృద్ధి చెందుచున్నది. శాస్త్రము క్రమేణ అభివృద్ధి గాంచుచున్నది. శాస్త్రజ్ఞులు ఒకక్షణమైననూ కాలమును వృథా చేయక నూతనవిషయములు కనుగొనుటకు వినియోగించుచున్నారు.

అమెరికా దేశంలో శాస్త్రజ్ఞులు కొందరుకలిసి చావు, దురారోగ్యములకు కారణాలు ఏమిగా యుండునా అని ఆలోచించుచున్నారు.

జీన్ గాస్ట్ అనే ఆడుబిడ్డను వారి శాస్త్ర పరిశోధనకు అనుకరణగా పెట్టుకొని ప్రయత్నిస్తున్నారు.

### 'శాశ్వతపు బిడ్డ'

వారు ఈ జీన్ గాస్ట్‌ను "శాశ్వతపు బిడ్డ" అని పిలుస్తారు. వారి ఉద్దేశ్యం ఆ బిడ్డ శాశ్వతముగా బ్రతుకునని. ఇప్పుడు ఆబిడ్డకు 7 నెలలు వయస్సు. వారనుకునే ప్రకారము ఆబిడ్డ ఎల్లప్పుడు సుఖముగానుండునట. బాధననుభవించదట. ముసలితనమును పొందదట. ఆఖరుకు చావనూ చావదట.

### బిడ్డపెంపకము.

ఏవిధంగావారు ఆబిడ్డను 'శాశ్వతపుబిడ్డ' అని పిలచెదరు? వారియొక్క ఆధారములేవి? ఆ బిడ్డను నూతన పద్ధతులలో పెంచడంలో ఆబిడ్డయొక్క శాశ్వతం ఆధారపడి వున్నది.

లాంగ్ ఐలండ్ అనేదిది అమెరికా దేశస్థులకు తమాషాగా కాలము గడపడానికి ఉపయోగపడే చోటు. అచ్చట 6 లక్షలు పౌనులు ఖర్చుపెట్టి ఒక ధనవంతుడు ఒక గొప్పభవనమును కట్టించాడు. సామాన్యమైన భవనమా? దానిలో సుమారు 100 గదులకు పైగావున్నాయి. ఆవరణలో దానికి టెన్నిస్ కోర్టులున్నాయి. ఈతకొట్టడానికి తొట్లున్నాయి. స్వారీచేయడానికి గుర్రాలున్నాయి. వ్యాయామమండలి ఉన్నది.

ఇట్టి వైభవోపేతమైన సుందర భవనంలో మన 'శాశ్వతపుబిడ్డ' జీన్ గాస్ట్ 20 సంవత్సరంల వయస్సువరకూ కాలము గడపాలట. సాధారణంగా మనము జబ్బుచేయకుండా దేహాన్ని అమిత జాగ్రత్తతో కాపాడుతూ దేహానికిగా ఎక్కువ పాటుపడుతాం. ఆబిడ్డను పెంచడం అట్లాగాదు ఆబిడ్డయొక్క మనస్సు నిర్మలముగా వున్నదా? లేదా? నిర్మలముగా నుండటానికి ఏవీ పద్ధతులను అవలంబింపచేయవలెను. అను విషయాలనుగురించి ఆ "శాశ్వతపుబిడ్డ" యొక్క మానసికాభివృద్ధికి ఎక్కువ వైద్యులు జాగ్రత్త పడుతుంటారట.

### దురాలోచన.

అవునయ్యా! పెంచుతున్నారు సరే! కొంచంగనే ఆబిడ్డను వారు "శాశ్వతపుబిడ్డ" అని ఎందుకు పిలవవలె, మానసికంగా పెంచగనే ఒక జీవి శాశ్వతంగా జీవిస్తుందా?

అంటే వారు మంచి సమాధానమే తయారు చేసిపెట్టుకొని యున్నారు మనకు చెప్పటానికి.

ఏ జబ్బుకుగాని, నలతకుగాని, పరి ద్దైన్య కారణం దురాలోచన. మన వైద్యులంతా జబ్బు వస్తేనువస్తై రాలు చేయడానికి కారణం కొన్ని క్రిములని చెప్పుతారు. కాని మన అమెరికన్ శాస్త్రజ్ఞులు అనికేప్పు అంటారు. జబ్బుగాని, ఏవిధమైన నలతగాని, మరి ఏ ఇతరజబ్బుగాని మానసికమైన దురాలోచనా ఫలితమంటారు.

మనము ఈతర్కంలో అసలు విషయం మరచిపోయాం. జీన్ గాస్ట్‌ను మరొక సారి మనస్సులో పెట్టుకొందాము.

జీన్ గాస్ట్ ఏవిధమైన దురాలోచనలు చేయకుండా ఎల్లప్పుడు సరియైన, నిజమైన సంగతులను ఆలోచన చేసేలాగున శాస్త్రజ్ఞులు ఆమెను తయారు చేయుచున్నారు.

వీరియొక్క ఉద్దేశ్యమే నిజమైతే జీన్ గాస్ట్ ఒక స్వచ్ఛమైన యువతిగా తయారవుతుందట.

ఆమె ఏప్రశ్నవేసి ఏవిషయము తెలిసికోగోరినను సరే తక్షణం ఆమెకు నిజమైన జవాబులివ్వబడునట.

### తల్లి—బిడ్డ

జీన్ గాస్ట్ పుట్టకపూర్వమే శాస్త్రజ్ఞులచేత పెంపకానికి తీసికోబడింది. వారు ఆబిడ్డ తల్లిదండ్రులను ఏరికోరి తీసికొనివచ్చారు. శాస్త్రపరిశోధనా ప్రారంభంనుండీ వీరు చాల ఒద్దికగా కాలం గడుపుతూ వచ్చారట 7 సంవత్సరముల వయస్సు వెళ్లినదాకా తల్లియొక్క దురాలోచనలు బిడ్డకు చెడ్డ చేస్తాయి. అందుచేత మన జీన్ గాస్ట్ యొక్క తల్లి తనబిడ్డకు 7 సంవత్సరముల వెళ్లేదాకా దురాలోచనలు చేయకుండా ఎల్లప్పుడూ సంతోషంగా కాలం గడుపుతుంటుంది. 7 సంవత్సరములు వెళ్లినపిదప తల్లి ఆచోటు వదలిపోతుంది. పెంపుడు తండ్రులు (శాస్త్రజ్ఞులు) జీన్ గాస్ట్‌ను పెంచుతారు.

### ముసలితనం లేదు.

జీన్ గాస్ట్ యొక్క జీవితంలో అసూయ, అపనమ్మిక, విరోధభావం, పగ మొదలగునవి ఉండకూడదు. పైన చెప్పబడిన దుర్గుణములన్నియూ, నాశకరమైనవి. వాటివలన దేహారోగ్యము చెడుతుంది. దురాలోచన వ్యాధులకు మూలకారణమవుతుంది.

అందుచే జీన్ గాస్ట్‌కు ఈదుర్గుణాలులేకుండా చేసినయెడల ఆమెకు జబ్బులు చేయవు. సంపూర్ణమైన ఆరోగ్యము కల్గివుండును. అని వారితలంపు. జీన్ గాస్ట్ అతృప్తికరమగు ఆలోచనలు చేయకుండుటవలన ఆమెకు అసంతృప్తి ఎప్పటికినీ కలుగజాలదు. సరియైన తలంపులు కల్గివున్నంతకాలము ఆమె ఎంతవయస్సు వచ్చినను ముసలితనమును పొందదు. ముసలితనానికి కారణం వైషమ్యములు గల్గిన తలంపులు గల్గివుండుటయే.

చెడ్డతలంపులు గల్గివుండడం ఆత్మహత్య చేసికొనుటకు సమానమని జీన్ గాస్ట్ చెప్పబడును. చావును గురించి భయపడడమే తాను చావటానికి ముఖ్యమైన కారణము గాబట్టి జీన్ గాస్ట్ చావును గురించి భయమేమాత్రము కల్గిండుకోను. అని శాస్త్రజ్ఞులు ఉద్దేశ్యపడుచున్నారు.


తానొకటి తలచ దైవ మొకటి తలచుతో ఏమో! అమెరికా శాస్త్రజ్ఞులు కృతకృత్యులౌతారో లేదో కాలమే మనకు చెప్పుతుంది.

—

డిశంబరు 25 నుండి, 27వ తారీకువరకు అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళన సమావేశం పూనాలో జరుగుతుంది.


PARALYSIS CURE

పక్షవాతము నకు



పడిపోయినకాళ్లుచేతులకు క్షయించినవాతానికి అమోఘమైన మందు

వారంమందు. Rs 5

Dr. Bomma Kesavulu, Paralysis Specialist, SANTHAPET, NELLORE.

బొమ్మాకేశవులు పక్షవాతస్పెషలిస్టు

సంతపేట నెల్లూరు

సకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




అమృతాంజనము




తామరమందు

సకలవిధములైన చర్మవ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియును బలమును ఆరోగ్యము నిచ్చును.

రామకృష్ణ ఖాదీభాండారం

★ ట్రంకురోడ్డు— నెల్లూరు. ★


మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. వస్త్రము, జరీచీటు, రాజాపాళెం, పొందూరు కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి కూడా యిస్తాం.

రాయవరపు జగన్నాథం,
ప్రొప్రయిటరు.

ఇందిర వారి

# ఇల్లాలు

ప్రేమమయ జీవితాన్ని
దానిలోని పరిణామాన్ని
చిత్రించే
మహోజ్వల చిత్రము



దర్శకత్వం: జి. రామబ్రహ్మం

★

కాంచనమాల-
రాజ్యం-
బాలసరస్వతి-
ఉమామహేశ్వరరావు-
సీతాపతిరావు-
రాజేశ్వరరావు-
మొదలగువారు
నటించినది—

# ILLALU

an INDIRADEVI PRODUCTION
*Directed by*
**G. RAMABRAHMAM**

STUDIO
M.P.P.C.

PHOTOGRAPHY . . . . . . . SAILEN BOSE
AUDIOGRAPHY . . . . . . VISWANATHAN
MUSIC . . . . . . . . . . RAJESWARARAO
DIALOGUES . . . . . . . . . DHARMARAO

**Sole Distributors:**
**Saraswati Talkies Ltd.,**
BEZWADA.

*Branch-*
**GANDHINAGAR,**
BENGLORE-


Printer, Publisher, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore,